TELTEL/2023/87917

# జనం వెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com



విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 276 | మంగళవారం 04 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6/-


# ఇవాళ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం



**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 3:–** ఈ నెల 4వ తేదీన తెలంగాణ అసెంబ్లీ సమావేశం కానుంది. అదే రోజు కులగణన సర్వే నివేదికను సభలో ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. ఆ రోజు ఉదయం 11 గంటలకు సభ సమావేశం కానుంది. 11 గంటలకు కులగణన సర్వే నివేదికను సభలో ప్రవేశ పెట్టనుంది సర్కార్. అదేరోజు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్ లో క్యాబినెట్ సమావేశం కానుంది. క్యాబినెట్ లో ఆమోదం పొందిన కులగణన సర్వేను 11 గంటలకు శాసనసభలో ప్రవేశ పెట్టనున్న రేవంత్ ప్రభుత్వం.అటు కులగణన నివేదిక క్యాబినెట్ సబ్ కమిటీకి అందింది. కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు సబ్ కమిటీకి అందజేశారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. 3.1శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనలేదని కమిషన్ తెలిపింది.కులగణన సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇది సువర్ణక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆయన అన్నారు. ఈ సర్వేను అడ్డుకోవడానికి దుష్ప్రచారాలు చేశారని మంత్రి పొన్నం ఆరోపించారు.విపక్షాల కుట్రలను ఛేదించి ప్రభుత్వం ఈ సర్వేను పూర్తి చేసిందన్నారు. ఏడాదిలోనే సర్వే నివేదిక తయారు చేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారాయన. తెలంగాణ బలహీనవర్గాల గొంతుగా వారికి అండగా ఉండే కార్యక్రమం తమ ప్రభుత్వం చేస్తుందన్నారు.

2లో

# కేసీఆర్ వైల్డ్ ఫైరేనా...



**జనం వెలుగు, మెదక్, ఫిబ్రవరి 3:–** తెలంగాణ గట్టుపై సరికొత్త రాజకీయం. రోజుకో హాట్ టాపిక్. ఎన్నో పొలిటికల్ ఇష్యూస్. డెవలప్‌మెంట్ ఏదైనా రాజకీయమంతా ఆయన చుట్టే. విమర్శ అయినా. పొగడ్తా అయినా. ఆయన మౌనంగా ఉన్నా. మాట్లాడినా అన్నింటా గులాబీ దళపతి ప్రస్తావన ఉండాల్సిందే. సీఎం రేవంత్ సవాల్ చేసినా. మంత్రులు రెచ్చిగొట్టినా సైలెంట్‌గా ఉంటూ.. ఇటు బీఆర్ఎస్ పార్టీలో అటు ప్రజల్లో పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తిరేపుతూ వచ్చిన కేసీఆర్ ఎట్టకేలకు మౌనం వీడారు. ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో జహీరాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన గులాబీ బాస్ గంభీరంగా అన్నీ గమనిస్తున్నానని చెప్పారు. తాను కొడితే మాములుగా ఉండదంటూ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతామన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరన్న కేసీఆర్. కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు.తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని చెప్పారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన గులాబీ బాస్.. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలంటూ గులాబీ క్యాడర్‌కు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెలాఖరున భారీ బహిరంగ సభ పెడుతున్నామని.. అందరూ తప్పకుండా రావాలన్నారు కేసీఆర్.కాంగ్రెస్‌పై అంతటా అసంతృప్తే ఉందన్న ఆయన.. రైతుబంధుకి రాంరాం, దళితబంధుకు జైభీం చెబుతారని ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. మంచేదో చెడేదో ప్రజలకు తెలిసి వచ్చిందని..కైలాసం ఆడితే పాము మింగినట్లు అయిందని..కాంగ్రెస్ పాలనను ఉదహరించారు కేసీఆర్. మాట్లాడితే ఫామ్ హౌస్, ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారని, ఫామ్ హౌస్‌లో పంటలే ఉంటాయని చెప్పుకొచ్చారు గులాబీ బాస్. గులాబీ దళపతి మౌనం వీడటం ఇప్పుడు ఆసక్తి రేపుతోంది.

2లో

# పార్టీ ఫిరాయించిన నేతలకు నోటీసులు

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 3:–** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత రెండో పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని వేసిన మొదటి పిటిషన్‌తో పాటు రెండో పిటిషన్‌ను విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిబ్రవరి 10న మొదటి పిటిషన్ విచారణతో పాటు రెండో పిటిషన్‌పై విచారణ చేస్తామని తాజా పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

తెలంగాణలో ఉప ఎన్నిలకు రెడీ: కేటీఆర్

పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ లోకి ఫిరాయింపుదారులను ఇకపై రక్షించడం అసాధ్యమని కేటీఆర్ ట్వీట్ చేశారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఇక ఎమ్మెల్యేలుగా కొనసాగడం కుదరదని, త్వరలోనే వారిపై వేటు పడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఉపఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# తెలంగాణకు కొత్త ఎయిర్ పోర్టులు

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 3:–** తెలంగాణలో ఎయిర్‌పోర్టులు చాలా తక్కువ. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు ఉంటే. రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కటే దిక్కు. బేగంపేట ఎయిర్‌పోర్టు వీఐపీల కోసం వినియోగిస్తుండగా వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో సేవలందించేది. ప్రస్తుతం మాత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక ప్రకటన చేశారు. పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా ప్రతి 150 కి.మీ ఎయిర్‌పోర్టులు ఉంటే తెలంగాణలో మాత్రం అందుబాటులో లేవని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు వరంగల్ మామునూరు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు సైతం పంపించారు. తాజాగా తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి. తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా 120 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని నాలుగు ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. ప్రస్తుతం వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు మరికొంత భూమి అవసరమని AAI రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో 253 ఎకరాలను ఎయిర్ పోర్టు నిర్మాణానికి అదనంగా కేటాయింలు చేసింది. ఇక్కడ బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అడుగులు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.ఇక కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కూడా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇక్కడ కూడా ప్రభుత్వ భూములు భారీగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మించనుండగా ఏఏఐ బృందం ఇప్పటికే ఫీజిబిలిటీ పరీక్షలను నిర్వహించింది. కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో వరంగల్ మామునూరు, కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఈ ఏడాదిలోనే అడుగులు పడనున్నాయి.

# ర్యాగింగ్ లో విద్యార్థి బలి

**జనం వెలుగు, కరీంనగర్, ఫిబ్రవరి 3:–** ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నా...ర్యాగింగ్ భూతం వీడటం లేదు. విద్యావ్యవస్థలో కాలనుగుణంగా ఎన్నో మార్పులు వచ్చినా...ఈ ర్యాగింగ్ జాడ్యం మాత్రం వదలడం లేదు. అమాయక విద్యార్థులు ర్యాగింగ్ ఒత్తిడి తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతుండగా...మరికొందరు బలవన్మరణానలకు( పాల్పడుతున్నారు. కరీంనగర్‌లో ఓ పీజీ విద్యార్థిని ఈ ర్యాగింగ్ కాటుకు బలైపోయింది. కరీంనగర్( ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్యవిద్యార్థిని ఆత్మహత్య కలకలం సృష్టిస్తోంది. తోటి విద్యార్థులు ర్యాగింగ్( చేయడం వల్లే ఆర్తీ సాహు బలవన్మరణం పాలైందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాదలోని అబిడ్స్‌కు చెందిన రాజేంద్రసాహు కుమార్తె ఆర్తీసాహు...కరీనంగర్ వైద్య కళాశాలలో పీజీ సెకండీయర్ చదవుతోంది. అయితే కొంతకాలంగా తోటివిద్యార్థులు ఆమెను ర్యాగింగ్ చేస్తున్నారని...తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నారంటూ ఆణె తల్లిదండ్రుల వద్ద వాపోయింది. అయితే వారు ఆమెకు నచ్చజెప్పి కళాశాలకు పంపిస్తున్నారు. మరికొన్నిరోజులు ఆగితే చదువు పూర్తవుతుందని...ఈ సమయంలో వారితో గొడవలు వద్దని బుజ్జగించారు. అయితే జనవరి 30న హాస్టల్ రూమ్ లో ఆర్తీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా....గమనించిన విద్యార్థులు హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కీర్తిసాహు కన్నుమూసింది. అయితే తన కుమార్తె బలవన్మరణానికి తోటి విద్యార్థి ఆశిష్(కారణమని ఆర్తీ తండ్రి రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కళాశాలలో చేరినప్పటి నుంచి ఆశిష్...ఆర్తీని ర్యాగింగ్ చేస్తున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రెండు నెలల క్రితం అందరి ముందు చెప్పుమీద కొట్టాడని ఆయన పోలీసులకు తెలిపాడు. ఈ విషయం తమతో చెబితే...మేమే సర్దుకుపొమ్మని చెప్పామని ఆయన కన్నీటిపర్యంతమయ్యాడు. రోజురోజుకు ఆశిష్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని ఆర్తీ తమతో చెప్పేదన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులందరూ అశీష్ ఇంటికి వెళ్లగా... ఆర్తీ మాత్రం వెళ్లలేదని ఆయన వివరించారు. అందరూ వస్తే నువ్వు ఎందుకు రాలేదని ఆర్తీసాహును ఆశిష్ కోప్పడంతో...జనవరి 29న ఒంటరిగా ఆమె ఆశిష్ ఇంటికి వెళ్లిందని అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ...తిరిగి హాస్టల్‌కు వచ్చిన మరుసటి రోజే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆర్తిసాహు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆర్తీ మరణం వెనక డాక్టర్ ఆశిష్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని...విచారణ జరిపి న్యాయం చేయాల్సిందిగా ఆయన పోలీసులనుకోరాడు. ముఖ్యంగా ఈ ర్యాగింగ్ భూతం వైద్యకళాశాలల్లోనే ఎక్కువగా ఉండటం కలకలం రేపుతోంది. కొద్దిరోజుల క్రితమే నల్గొండలోనే వైద్య కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారని ఓ జూనియర్ డాక్టర్ సహా ముగ్గురు వైద్య విద్యార్థులపై వేటుపడింది. అలాగే ఖమ్మం వైద్యకళాశాలలోనూ నూతనంగా చేరిన విద్యార్థి హెయిర్‌స్టైల్ బాగోలేదని...మరోసారి ఇలా కనిపిస్తే ఊరుకోమంటూ సీనియర్ విద్యార్థులు హెచ్చరించడం కలకలం సృష్టించింది. పాలమూరులోనూ విద్యార్థులను సీనియర్లు గోడకుర్చీ వేయించడం వంటి ఘటనలు బయపడ్డాయి. ప్రతి వైద్య కళాశాలలోనూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఉన్నప్పటికీ....అవి తీసుకునే చర్యలు నామమాత్రమేనని విద్యార్థులు వాపోతున్నారు. కమిటీకి ఫిర్యాదు చేసినా...చిన్నచిన్న విషయాలు పట్టించుకోవద్దని బాధితులకు హితబోధలు చేస్తున్నారు.ర్యాగింగ్‌కు పాల్పడటం క్రిమినల్ చర్య అంటూ న్యాయస్థానాలు సహా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ హెచ్చరించినా...సీనియర్ విద్యార్థుల ఆగడాలు ఆగడంలేదు. అటు కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లకు సైతం ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నా...ర్యాగింగ్ భూతం విజృంభిస్తూనే ఉంది.

## కులగణన సక్సెస్
## దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3:–** తెలంగాణ వ్యాప్తంగా కుల గణన నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించారు. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగణన విజయవంతం కావడంతో అన్ని రాష్ట్రాలు సర్వే నిర్వహణపై దృష్టి సారించాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కులగణన సర్వేపై విమర్శలు చేస్తున్న నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. కుల గణన నివేదికను ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీకి అందించడం జరిగిందన, పలు అంశాలు చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పూర్తి చేసిందని, ఇప్పటికీ వివరాలు ఇవ్వనివారు ఎవరైనా ఉంటే వివరాలు అందించవచ్చని మంత్రి పొన్నం సూచించారు.

2లో

# ఇవాళ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

మంత్రి పొన్నం ప్రభాకర్.కులగణన సర్వేకు సంబంధించిన రిపోర్టును ప్రణాళిక సంఘం ఇవాళ క్యాబినెట్ సబ్ కమిటీకి అందించింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోనే సబ్ కమిటీ.. ఈ నివేదికపై చర్చించింది. దాదాపు 50 రోజులు పాటు ఈ కులగణన సర్వే జరగ్గా, కోటి 10 లక్షల కుటుంబాలు ఇందులో పాల్గొన్నాయి. ఏయే కులాలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు అనేదానిపై ప్రభుత్వం ఈ సర్వేలో ప్రధానంగా దృష్టి సారించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలి అనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 55.85 శాతం మంది బీసీలు ఉన్నారని కులగణన సర్వేలో తేలినట్లుగా తెలుస్తోంది. సర్వే నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. త్వరలో మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశం కానుంది. అందులో కులగణన సర్వే నివేదికపై చర్చించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశంలో సర్వేకు సంబంధించిన నివేదికను ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అనంతరం



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు, ఇతర కులాలకు ఎంత మేర శాతం రిజర్వేషన్లు కల్పించాలి అనేదానిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మంత్రివర్గ ఉప సంఘానికి కులగణన సర్వే చేరింది. దీనిపై తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అధికారులు వివరాలు తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేసినట్లు ఉతమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నట్లు వివరించారు. 96.9 శాతం (3.50 కోట్లు) మంది ఈ సర్వేలో పాల్గొని వివరాలు నమోదుచేసుకున్నారని తెలిపారు. 3.1 శాతం (16 లక్షల) మంది పలు కారణాలతో వివరాలు ఇవ్వలేదని చెప్పారు. బీసీ జనాభా లెక్కించాలనేది తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోరిక అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. భారత్‌లో ఇటువంటి సర్వే ఎక్కడా జరగలేదని తెలిపారు. వెనుకబడ్డ తరగతుల వారికి న్యాయం చేయాలని తమ ఆకాంక్ష అని ఉత్తమ్ చెప్పారు.

కులగణన ప్రకారం వివరాలు

**తెలంగాణలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం**

**ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం**

**ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం**

**బీసీల జనాభా 46.25 శాతం**

**ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల సంఖ్య 56.33 శాతం**

**ముస్లి మైనారిటీల బీసీల జనాభా 10.08 శాతం**

**ఎస్టీల జనాభా 10.45 శాతం**

**ఎస్సీల జనాభా 17.43 శాతం.**

ఇప్పటికీ వివరాలు ఇవ్వనివారు ఎవరైనా ఉంటే వివరాలు అందించవచ్చని మంత్రి పొన్నం సూచించారు. ప్రధాన రాజకీయ పార్టీల పెద్ద నేతలు కూడా సర్వేకు వివరాలు ఇవ్వలేదని, కవిత ఒక్కరే సర్వే బృందానికి వివరాలన్నీ అందించారన్నారు. బీసీలకు న్యాయం జరిగే సమయం వచ్చిందని, దానిని ఎవరు అడ్డుకోవాలని చూసినా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమానికి అడ్డుపడే శక్తులు ఉంటే వారిని అడ్డుకొని ముందుకు పోవాలని కోరుతున్నట్లు మంత్రి పొన్నం సూచించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ అభినందిస్తూ సంబరాలు చేయాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. నాడు ప్రభుత్వ ఉద్యోగులు సర్వేల కోసం వస్తే దాడులు చేసి అవమానించారన్నారు. నేడు అదే సర్వే విజయవంతం కావడంతో సైలెంట్ అయ్యారన్నారు. గతంలో మాదిరిగా సర్వేకు సంబంధించిన అన్ని వివరాలను ఫ్రిజ్ లో పెట్టే రకం తాము కాదని, తప్పనిసరిగా అన్ని వివరాలను సమాజం ముందు ఉంచుతామన్నారు. ఇంకా సర్వేపై ఎవరికైనా అనుమానాలు ఉంటే తక్షణం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వివరాలు ఇవ్వనివారు ఎందుకు ఇవ్వలేదో కవిత ప్రశ్నించాలని మంత్రి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలని, తాను కోరుకుంటున్నట్లు, అందుకు ప్రత్యేక ఆహ్వానం ఏమి కానీ అందజేయమని మంత్రి అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ రేపు సభకు హాజరవుతారని.. లేకుంటే వేరేలా ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు. సర్వే గురించి సర్వేకు సహకరించని వారు కూడా మాట్లాడడం అర్ధరహితంగా ఉందని, రాష్ట్రంలో 96.9% సర్వే పూర్తిగా జరిగిందన్నారు. మంత్రి పొన్నం కామెంట్స్ ను బట్టి ఇప్పుడు బడా లీడర్స్ చాలా వరకు తమ వివరాలు ఇవ్వలేదని చెప్పవచ్చు. అసలు సామాన్య ప్రజానీకం అందించిన వివరాలను బడా నేతలు అందించక పోవడం వెనుక పెద్ద మతలబు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కేవలం సామాన్యులకేనా, ఇప్పటికైనా మారండి.. సర్వే కు మీ వివరాలు అన్నీ ఇవ్వండి అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. మరి ఇప్పటికీ సర్వే వివరాలు చెప్పని ఆ నేతలు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# కులగణన సక్సెస్

## దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 3:–** తెలంగాణ వ్యాప్తంగా కుల గణన నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించారు. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగణన విజయవంతం కావడంతో అన్ని రాష్ట్రాలు సర్వే నిర్వహణపై దృష్టి సారించాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కులగణన సర్వేపై విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. కుల గణన నివేదికను ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీకి అందించడం జరిగిందన, పలు అంశాలు చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పూర్తి చేసిందని,

# కేసీఆర్ వైల్డ్ ఫైరేనా...

నాలుగు ప్రభుత్వ పథకాలు అమలుపై కన్ఫ్యూజన్ రైతు బంధు ఆలస్యంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్న వేళ కేసీఆర్ సమరమే అంటూ ప్రకటించడం గులాబీ క్యాడర్‌లో జోష్ నింపుతోంది. అయితే ముందస్తు వ్యూహం ప్రకారమే ఫిబ్రవరి నుంచి ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారట కేసీఆర్. సంక్రాంతి పీడ దినాలు అయిపోయాక జనవరి 15 తర్వాత ఫీల్డ్‌లోకి దిగాలని భావించారు కేసీఆర్. ఇంకాస్త టైమ్ ఇచ్చి ఇప్పుడు ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ పెడతామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని భావించే కేసీఆర్ ఇప్పటివరకు ఆగారని ఇక ఫుల్ టైమ్ పబ్లిక్‌లోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారని చెప్తున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ వైఫల్యాల మీద సమరభేరి పూరిస్తామంటున్నారు. భారీ పబ్లిక్ మీటింగ్ పెట్టి రేవంత్ సర్కార్ ఫెయిల్యూర్స్‌ను ఎండగడతామని ఇక జనంలోనే ఉంటామని చెప్పుకొస్తున్నారు. కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ, కేసీఆర్ మీడియాలో కనిపించని లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోందని అటు ప్రజలు, ఇటు రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ మౌనం వీడటం ఆసక్తిని రేపుతోంది. ఈ మధ్యే కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన సీఎం రేవంత్‌పై పబ్లిక్ ఒపీనియన్ ఏంటో తెలుసుకునేందుకు కేసీఆర్ ఓ సర్వే చేయించినట్లు వార్తలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో 10శాతం ఓట్లు తగ్గాయని కేసీఆర్ చేయించిన సర్వేలో తేలిందట. ఆ సర్వే రిపోర్టుకు తగ్గట్లుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయని తాను పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట గులాబీ బాస్. ఇప్పటికే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తోంది బీఆర్ఎస్. రైతు ధర్నాల్లో కేటీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ఏడాది పాలన అయిపోవడంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ భారీ సభ పెట్టబోతున్నారట. ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ రంగం ఎలా ఉండే. ఇప్పుడెలా ఉంది? ఐటీ పరిస్థితి ఏంటి? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి. ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే అంతా సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం. ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభతో కేసీఆర్ ప్రజల ముందుకు వచ్చి ఆ తర్వాత జిల్లాల పర్యటనలు వెళ్లే అవకాశం ఉందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరైన టైమ్ చూసి ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తాలని కేసీఆర్ భావిస్తున్నారని ఇప్పుడు జనాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని దాన్ని క్యాచ్ చేసుకోవాలని అనుకుంటున్నారని తెలుస్తోంది. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయో.

## వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన రైతులు

**జనం వెలుగు, మహబూబాబాద్:–** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో భూముల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు నిరసన తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు పాస్ పుస్తకాలు అందజేయకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని రైతులు తెలిపారు.

## రేషన్ డీలర్ దోపిడీ - లబ్ధిదారుల నుంచి అక్రమంగా బియ్యం కోత




**జనంవెలుగు, నిర్మల్:–** లక్ష్మణ్ చందా మండలంలోని ధర్మారం గ్రామంలో రేషన్ డీలర్ లబ్ధిదారులను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలో 300 పైగా రేషన్ కార్డుదారులు ఉన్నప్పటికీ, ఒక్కో కార్డు నుంచి ఒక కిలో బియ్యం కోత పెట్టడం ద్వారా భారీగా బియ్యం మాయం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డీలర్ తట్టు సంచులతో తూకం వేసి, ఆ తర్వాత సాదా సంచుల్లో బియ్యం పంపిణీ చేయడం ద్వారా లబ్ధిదారులకు కేటాయించాల్సిన పూర్తిస్థాయిలో సరుకును అందించకుండా అక్రమ మార్గంలో నిల్వ చేస్తున్నాడు. ఈ విధానంతో ప్రతి నెలా మూడు క్వింటాళ్లకు పైగా బియ్యం మాయమవుతోందని గ్రామస్థులు ఆరోపించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులైన లక్ష్మణ్ చందా రెవెన్యూ అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే నిర్మల్ కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయనున్నట్లు హెచ్చరించారు. స్థానిక ప్రజలు ఈ అక్రమాలను అరికట్టేందుకు రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అవగాహన లేక క్యాన్సర్ బారిన పడుతున్నారు

**జనం వెలుగు, హైదరాబాద్:–** నిత్యం ఎన్నో సమస్యలతో మహిళలు పోరాడుతుంటారని అలాంటి వారు సరైన అవగాహన లేకపోవడంతోనే బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్నారని సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి అన్నారు. గర్భాశయ క్యాన్సర్పై అవగాహన, ఉచిత టీకా డ్రైవ్ కార్యక్రమం జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్లో జరిగింది.

# బిసి కుల గణనపై కాంగ్రెసు కాకి లెక్కలు

## బిఆర్ఎస్ ఎంఎల్సి కవిత

**జనం వెలుగు, ఆర్మూర్:–** బిసి కుల గణనపై కాంగ్రెసు ప్రభుత్వం కాకి లెక్కలు చెప్తుందని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత విమర్శించారు. తెలంగాణాలో సుమారు 52 శాతం బిసిలున్నట్లు తెలుస్తొందని ఆమె అన్నారు. 2014 లో కేసిఆర్ నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేలో 3 కోట్ల 68 లక్షల జనాభా అని తేలిందని ఆమె తెలిపారు. ఇటీవల కాంగ్రెసు ప్రభుత్వం చేసిన సమగ్ర కుల గణనతో కోటి 15 లక్షల ఇండ్లు ఉన్నాయని చెబుతుందని ఆమె అన్నారు. రాష్ట్రంలో సుమారు 52 శాతం మంది బిసిలుండగా ఈ కాంగ్రెసు ప్రభుత్వం కేవలం 46 శాతం బిసిలున్నట్లు తేల్చడం బాధాకరమని ఆమె తెలిపారు. కాంగ్రెసు కాకి లెక్కలతోనైన బిసిలకు రిజర్వేషన్లను



పెంచడం కోసం అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. బిసిలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాతే స్థానిక సంస్థాగత ఎన్నికలను నిర్వహించాలని ఆమె వ్యాఖ్యానించారు. సకల జనుల సర్వేకు ఇప్పటి ఈ సర్వేకు 21 లక్షల బిసి లెక్కల జనాభాలో తేడా కనిపిస్తుందని ఆమె తెలిపారు. సకల జనుల సర్వేలో ఓసిల జనాభా చాలా తక్కువని తేలిందని ఇటీవల నిర్వహించిన సర్వేలో చాలా ఎక్కువ కనిపిస్తుందని కేవలం ఓసిల జనాభా పెరిగి బిసి, ఎస్సీ, ఎస్టీల జనాభా ఎలా తగ్గుతుందో దీని వెనుక గల మతలబు ఏంటో రాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పాలని ఆమె ప్రశ్నించారు. బిసిల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ని జంగా చిత్తశుద్ధి ఉంటే నిర్వహించిన సర్వే డేటాను సమీక్షకు పెట్టాలని, బిసిల పట్ల ఈ కాంగ్రెసు ప్రభుత్వానికి చిన్న చూపెందుకని ఆమె విమర్శించారు.

# పసుపుకు మద్దతు ధర 15 వేల ఇవ్వాలి

## రైతు జెఏసి నాయకుడు ప్రభాకర్

**జనం వెలుగు, ఆర్మూర్:–** పసుపు పంటకు మద్దతు ధర 15 వేల రూపాయలు ఇవ్వాలని రైతు జెఏసి నాయకుడు వి ప్రభాకర్ డిమాండ్ చేశాడు. ఆర్మూర్ పట్టణంలోని కుమార నారాయణ భవనంలో సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. గత నాలుగు దశాబ్దాల పోరాటాల ఫలితంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశాడు. పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం నిజామాబాదా లేక ఢిల్లీ కేంద్రంగా ఉంటుందా అని స్ప ష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరాడు. వ్యవసాయ మార్కెటులో వ్యాపారులు కృత్రిమంగా మార్కెటు ధరను ఈ నెల 3 న తగ్గిస్తు కొన్ని పసుపు కుప్పలకు క్వింటాలుకు 12 వేల రూపాయలుగా చూపిస్తున్నా 90 శాతం మంది క్వింటాలుకు 8 వేల రూపాయలు మాత్రమే పలుకుతోందని వాస్తవాలను చూపించకుండా మార్కెటు అధికారులు ప్రచారం చేయడాన్ని ఆయన తప్పు పట్టాడు. పసుపు పంటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా అన్ని పంటలకు 500 రుపాయల బోనస్ ఇస్తానని, ఇప్పటికి ఒక్క పంటకు మాత్రమే ఇచ్చారని తొమ్మిది మాసాలుగా సాగు చేయడం, పెట్టుబడి ఎకరానికి లక్ష 50 వేల రూపాయలు ఉంటుందని అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం పసుపు పంటకు క్వింటాలుకు ఒక వేయి రుపాయల బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. దేశ ఆదాయంలో సహితం తమ వంతు ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్న వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించాడు. ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని




వ్యవసాయ రంగానికి అనుకూలంగా పెద్ద మొత్తంలో కేటాయింపులు సవరించక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించాడు. ఈ సమావేశంలో జెఏసి నాయకులు బి దేవరాం, దేగాం యాదగౌడు, మంథని గంగారాం, సుర్బిర్యాల లింగారెడ్డి, స్వామి యాదవ్, బి కిషన్, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.